# నా చందమామ

మబ్బుల్లో దాగేవు నా చందమామ

చుక్కలతో ఆడేవు ఓ చక్కనమ్మ

వలపుంది నీలోన ఆకాశమంత

కురిపించు నా పైన ఆ వలపు కాస్తంత

కల లోన వస్తావు, కౌగిలంటుంటావు

కను తెరచి చూస్తేను, కాదు పొమ్మంటావు

దూరాన ఉంటావు దరికి వస్తుంటావు

దగ్గరికి వస్తేను, దూరమని అంటావు

చెట్టెక్కి చూసినా, పుట్టెక్కి చూసినా

అర్ద రేత్రి దాక, అందరిని అడిగినా

రవ్వంత ఆశ తో రాత్రంతా చూసినా

కల లోని రాణి వలె కౌగలిస్తావని

మీ మహర్షి (కలం పేరు)

ప్రకాశ మూర్తి, గుడిపాల, చిత్తూరు